



9

# జ్యోతిశ్శాస్త్ర విషయము.



WITH.


THE COMPLIMENTS OF THE

MAHARAJAH OF BOBBILI.

---

Sri rangaraya vilasa press.

1905.




# జ్యోతిశ్శాస్త్రము లేక జ్యోతిషము.

9

మన దేశములలోని యీజ్యోతిష విషయమున జ్యోతిష్కులు చెప్పునది నమ్ముటయే కాని యాశాస్త్రవిషయమును మనలో ననేకులు విమర్శించి యుండరు గదా! ఆశాస్త్ర మెద్ది- యెన్ని భాగములుగలది- దానిలో నమ్మవలసినవియు- నమ్మరానివియు నైనవిషయములెవ్వి? వానిని గొంతవఱకు విచారించి చూచెదము. ఇప్పటికాలమున నీశాస్త్రము మూడువిధములుగ విభజింపబడి వ్యవహరింప బడుచున్నది.

(1) సిద్ధాంతము.

(2) జాతకము.

(3) ముహూర్తము.

అందు సిద్ధాంత భాగములో నీకాలమున సూర్యసిద్ధాంతమే వ్యవహారములో నుండుటనుబట్టి యాసూర్యసిద్ధాంత ప్రకారమే తక్కిన రెండు భాగములు ప్రా

తక- ముహూర్త భాగములు ) చెప్పబడుచున్నయవి.

సూర్య సిద్ధాంతము.

ఈ సిద్ధాంతము పూర్వకాలమున మనదేశమందు లేదు. ఇతర దేశస్థులవలన నవీనముగ గలుప బడినది. పూర్వకాలమున వట్టికరటిచేత గనిపెట్టబడు చం ద్రుడును నతని మార్గమునందు నిరువదియేడు(అ శ్వినిమొదలు రేవతివఱకు తారలే ప్రధానములని త లచియుండిరి. కాబట్టి మే చాంద్రమానము లేర్పడిన వి ముహూర్తాదులకు జంద్ర తారాబలములే ప్రధాన ములై యుండినవి. అందు జంద్రబలము దరిదిలాది. ముహూర్త విషయమును వ్రాయునపుడు తారాబ ల విషయమున జర్చింతము. దూర దర్శకయం త్ర సాధనములు లేనితరి భూమిచుట్టును దిరుగుచుం డునట్టియు వృద్ధిక్షయములును గాలభేదమును గల గినట్టియు మఱియు నోషధుల కధిపతియగునట్టి చం ద్రుని నప్పటి సిద్ధాంతులు ప్రధానముగ దీసికొన టలో సందియమేమి? ఇప్పటివారు గూడ భూమికిజం ద్రుడును సూర్యునివలె బ్రధాన గ్రహమని యొప్ప కతప్పదు- ఆ హేతువుచేతనే యాగ్రంధకర్తలు సు

ర్యుని తరువాత చంద్రునినేయుంచి లెక్కింతురు. ఒక గ్రంథకర్త చంద్రునినే మొదటి గ్రహముగాదీసికొనెను. పయివిషయమటుండగా మొదట నీసూర్యసిద్ధాంతమెట్టుల బ్రచురపరపబడినదో విచారింతము. ఇది మొదట ఈజప్టు, గ్రీసుదేశములలో బుట్టినటులనన్ని దేశములవారు నొప్పుకొనుచున్నారు. గ్రీసుదేశస్థులు అలెగ్జాండర్ - ది- గ్రేట్ అనుచక్రవర్తి మన దేశముమీద దండెత్తి వచ్చినపుడాయనతో మన దేశమునకు బ్రథమతఃవచ్చిరి. ఆయన వచ్చినకాలము. క్రీస్తుశకమునకుముందు 327సంవత్సరములైయున్నది. ఆచక్రవర్తితో నప్పుడనేకవిద్వాంసులు వచ్చియుండిరి. తిరుగ వారితో మనదేశపు విద్వాంసులు కూడవెళ్ళియుండిరి. వారిలోని సిద్ధాంతులవలన మనవారు సూర్యసిద్ధాంతమును నేర్చికొని యుండవలెను. ఈసిద్ధాంతకర్తలలోయవనాచార్యుడను నొకడుండినటులనిప్పటికిని మనవారొప్పుకొనుచున్నారు. యవనుడనగా మ్లేచ్ఛుడు, కాశ్మీర, పాంచాల దేశములకు బయిబడిన దేశములవారి నందఱిని మనవారు యవనులనియు, మ్లేచ్ఛులనియు వాడుటకలదు. ఆదిక్కు

నుండివచ్చిన వానివలన నేర్చికొనిరి కావున యవనా చార్యుడని యాతనిని వ్యవహరించిరి. ఆచార్యశబ్దము విద్యాబోధకుని·లేక- మంత్రబోధకుని జెప్పను. యవనుడగు నాచార్యుడుగాన యవనాచార్యుడయ్యెను. అహహా? ఇక్కాలపువారికంటె నలెగ్జాండర్-ది,గ్రేట్ మన దేశమునకు వచ్చిన కాలపువారెంత కృతజ్ఞులు? ఇప్పటివారు తండ్రియు- గురువును జెప్పినదానిని నేనే చెప్పితినని ప్రకటించుచు గర్వపడువారై యున్నారు. ఇంతియకాక తండ్రిని-గురువును మించిన వాడననియు జెప్పుకొనుట కలదు మఱియు మొదట సూర్య సిద్ధాంతకర్త మయుడని మనవారు చెప్పుదురు సూర్య సిద్ధాంత ప్రారంభమున నీతీరున జెప్పబడియున్నది.

శ్లో॥ అల్పావశిష్టే తుకృతే మయోనామ మహాసురః। రహస్యం పరమంపుణ్యం జిజ్ఞాసు ర్జ్ఞానముత్తమమ్। వేదాంగ మగ్ర్యమఖిలం జ్యోతిషాం గతి కారణమ్। ఆరాధయ న్ వివస్వంతం తపస్తేపే సు దుస్తరమ్। తోషి తస్తపసా తేన ప్రీతస్త

స్వైరార్థినే। గ్రహాణాంచరితం ప్రాదాన్మయా
య సవితాస్వయమ్। విదితస్తే మహాభాగ తపసా
రాధితో స్మ్యహమ్। దద్యాం కాలాశ్రయం జ్ఞానం
జ్యోతిషాం చరితం మహత్ । నమేతేజస్సహః
కశ్చిదాఖ్యాతుం నాస్తి మేక్షణః। మదంశః పురు
షోయంతే నిశ్శేషంకథయిష్యతి। ఇత్యుక్త్వాంత
ర్దధే దేవస్సమాదిశ్యాంశ మాత్మనః। సపుమాన్మ
యమాహేదంప్రణతం ప్రాంజలిం స్థితమ్॥

మయుడను నొకరాక్షసుడు సూర్యునిగూర్చి త
పస్సు జేసినట్లును నాసూర్యుడతనికి బ్రిత్యక్షమై నా
వేశిమి నీవుతాళజాలవు గావున నా తేజోంశముచే సృ
జింపబడువాని వలన నీకు సిద్ధాంతము చెప్పంబడు నని
యు నటుల సృజింపబడిన వానివలన నీసిద్ధాంతము
మయునకుపదేశింప బడినట్లును నాశ్లోకముల వలన వ్య
క్తపడుచున్నది. సూర్యుడును నతనిచుట్టును భూమివ
లె దిరుగుగ్రహములును వీనివిషయమున జెప్పబడిన సి
ద్ధాంతముగాన సూర్య సిద్ధాంతమని చెప్పబడుచున్న
ది. మయుడనువాడు ఈజిప్టుదేశస్థుడు.గ్రీసు దేశస్థ

లును నీసూర్యసిద్ధాంతము ఈజిప్టుదేశస్థులవలన దెలిసి కొనబడినదని యొప్పుకొనియున్నారు. అయినను వృద్ధిచేసినవారు గ్రీసుదేశపువారే. యవనాచార్యుడీదేశపువాడై యున్నాడు. ఈయయుడు అలెగ్జాండర్-ది గ్రేట్ వెంటవచ్చినవాడో లేక స్వల్పకాలము ముందుగాని వెనుకగాని వచ్చినవాడోయయి యుండును. వాడీజిప్టుదేస్థు డగుటజేసి నల్లగాను దృఢశరీరి గాను నుండెను అనగా సిద్దీవాడు. సిద్దీవాడుగాన నప్పటి మనవారు రాక్షసుడని తలచిరి నల్లగానుండుటనుబట్టి సూర్యునిగూర్చి తపస్సుచేసి యాతనిబ ల్యక్షమగునటుల జేయుటచే గాబోలు నితడు నల్లని వాడాయెననితలంచిరి. అయితేక్రీస్తుశకమునకు ముందు 327 సంవత్సరములకు బూర్వము గ్రీసుదేశస్థులు మనదేశమునకు వచ్చి మనవారికీ సూర్య సిద్ధాంతమును జెప్పియున్నారని ముందుమీాదే వ్రాసియుంటిరి మయుడును నింతమించుగ నాకాలపు వాడేయగును. కృతయుగమల్పావశిష్టమై యుండగా నిది జరిగినదని మీారుదహరించిన శ్లోకములలోనే కనుపట్టుచున్నదని కొందరాక్షేపింప వచ్చును.

నవూ ధానము.

మనవారు శాస్త్రములకును బురాణములకును నిం క నవీన గ్రంథములకును గాలమును దీసికొన వలసివ చ్చినపుడు సృష్ట్యాదినిగాని కృతయుగమునుగాని యెత్తుకొనుటయు, ఉపదేశకర్తలను గాని వంశకర్త లనుగాని యెత్తుకొనుటలో దిమూర్తులలో నొక రినిగాని నారదాది ఋషులనుగాని సూర్యచంద్రేంద్రా దులనుగాని దీసికొనుటయు నలవాటుపడి యున్నా రు. మఱియు బూర్వకాలపు వారు మాకీవిధముగ ద పస్సులో దెలియవచ్చెననియు, నిప్పటి కాలపువారు మాకీవిధముగ స్వప్నములో దెలియ వచ్చెనదనియు జెప్పుటయు నలవాటుపడి యున్నారు. తపస్సు విష యము దెలియనిదిగాన నేనేమియు జెప్పవసమర్థు డను. స్వప్నములో దెలియవచ్చినదనుట భ్రమగాని వేరు కాదు. ఈపై యంశములు, ఆయా శాస్త్రము యొక్కయు గ్రంథముయొక్కయు బ్రామాణ్యమును, వంశముల యాధిక్యమును హెచ్చుచేయుటకు గాని వేరుగాదని తోంచెను వివేకముగలవారికి దోచక మా నదుగదా? పైని చెప్పబడిన గ్రీసుదేశ్యులు మనదేశము

నకు వచ్చినకాలమునాటిదే యీసూర్యసిద్ధాంతము గాని యంతకు ముందులేదనుటకు మఱియొక ప్రబల నిదర్శనము గలదు.

పదునెనిమిది పురాణములలోను నుప పురాణముల లోను భూమినివర్ణించుటలో గుండ్రముగానుండక ప రువుగా నున్నదనియు దానిని యాదిశేషుడు నష్టది గ్గజములు ఆదివరాహము ఆదికూర్మము సప్తకులప ర్వతములును మోయుచున్నవనియు నాయా పురా ణకర్తలకు దోచినట్లుగా జెప్పబడియున్నది. ఆకా లమునకు సూర్యసిద్ధాంతము తెలియబడలేదని చెప్పు టకు సందియము లేదుగదా; పురాణములన్నియు నిం చుమించుగా శ్రీకృష్ణుని యొక్కయు బాండవుల యొ క్కయు లేదా తత్కాలపు రాజులయొక్కయు గథ లను గలిగి యున్నవి. మతాభిమానముచే గలిగిన యీర్ష్యలచేత గల్పింప బడిన కేవలశైవ పురాణము లలోని కథలు నాకు దెలియవు గాని యవి శ్రీమత్ శంకర రామానుజాచార్యులవారి కాలమునకు బిద ప బుట్టినవి కావున మిక్కిలి నవీనములే. శ్రీకృష్ణు ని యొక్కయు బాండవుల యొక్కయు గథలను

ంగి యున్నందున నాపురాణములు భారత యుద్ధా
ంతరకాలమున జెప్పబడిన వనుటకు సందియము
లేదు కదా? వ్యాసులు భారతకాలము నాటివాడు.
పురాణము లన్నియు వ్యాస ప్రోక్తములై యున్నట్లు
చెప్పుదురు లేదా అందుగొన్ని యైన వ్యాసప్రోక్త
ములై యుండవచ్చును తక్కినివి యన్నియు నతని పే
రితో నితరులచే జెప్పబడి యుండవలెను- శ్రీకృష్ణుల
వారి కాలము ఈదేశమునందును యూరోపు దేశ
మునందును గల యనేక విద్వాంసుల వలన గ్రీస్తు
శకమునకు ముందు 15 లేక 16 శతాబ్దముల మధ్య
కాలమున కంటె హెచ్చుగతకాలముగ నెవ్వరివలన
సమర్థింప బడలేదు. ఆహెచ్చుగ జెప్పిన కాల
మును బట్టి చూచినను మూడువేల నాలుగు నూ
యేబదియైదు సంవత్సరముల క్రిందటి కాల
ముయున్నది లేదా మన హిందువులు నమ్మియున్న
లమును దీసికొన్నను నయిదు వేల వర్షముల
దటి కాలమైయున్నది. ఆదరిమిలాను మనపురా
ములన్నియు పుట్టియున్నవి. వాని కాలము నాటికి
దేశజులకు సూర్య సిద్ధాంతము తెలియదు. అల

గ్జాండర్ ది గ్రేట్ మనదేశమును జయించుటకు
చ్చినకాలమిప్పటికి రెండువేల రెండునూరుల య
వదియేడు సంవత్సరములై యున్నది. శ్రీకృష్ణుల్ల వా
కాలము మూడువేల నాలుగు నూరుల చిల్లరనై
ట్లు నవీన విద్వాంసులును నొప్పియున్నారు. పై రె
డు కాలముల మధ్యకాలము ఒకవేయి రెండునూ
లచిల్లరగానున్నది ఈకాలము మనపురాణములని
యు బుట్టుటకు దగినంతికాలముగ గనపడుచున్న
ఒప్పుక తప్పని మరియొక దృష్టాంత మేమనిన
ఈసూర్యసిద్ధాంతమును విరివిచేసి చెప్పిన మన దేశ
గ్రంథ కర్తల కాలముచెప్పబడి యున్నది.

గ్రంథములు . . . . . శాలివాహనశకము

1 ఆర్యభటసిద్ధాంతము. A.D. 50
2 బ్రహ్మగుప్త విరచిత బ్రహ్మసిద్ధాంతము. ,, 62
3 ధీవృద్ధిదము లల్లాచార్యకృతము ,, 9
4 సిద్ధాంతసిరోమణి భాస్కరాచార్యవిరచితము, 115
5 గ్రహలాఘవము గణేశదైవజ్ఞకృతము ,, 15
మొదటిగ్రంథముయొక్క కాలమును దీసికొనిన
పదునాలుగు నూరుల మైదుసంవత్సరముల కి

ు కాల్మైయున్నది గ్రీసుదేశస్థులు మనదేశమునకు వ
చ్చినకాలము రెండువేల రెండునూరుల చిల్లరమైయుు
న్నది. కావున మయుని వలన విరివిగాను గొంతవఱకు
యవనా చార్యుని వలనను రెండువేల రెండునూరుల
చిల్లర సంవత్సరముల క్రిందట నీసూర్య సిద్ధాంతము
గ్రహింపబడినదనుట నిస్సందేహము. మఱియు బృ
హజ్జాతకములోని యనేక సంజ్ఞాపదములు సంస్కృ
తపు పేరులు గావు. అవి యితర భాషలలోని మాట
లని యిప్పటి జ్యోతిష్కులు నొప్పుకతప్పదు ఆమా
టలు గ్రీకు భాషలోనుంచి వచ్చి కాలక్రమమున జా
మారి యుండవచ్చును. అంతకుముందు మనదే
శములోనున్న బ్రహ్మ సోమ సిద్ధాంతములకంటె నీ
సూర్యసిద్ధాంతము నిదర్శనమైనదయి యున్నందున
నియందే చాలగురుతు కలిగి దీనిలో విశేషముల
ను మనవారు కనిపెట్ట సాగిరి.

---

## జాతక విషయము.

ఈజ్యోతిశ్శాస్త్రము పైనిచెప్పబడిన ప్రకారము మూడు విధములుగ విభజింపబడి యున్నది.

1. సిద్ధాంతభాగము.

2. జాతకభాగము.

3. ముహూర్తభాగము.

మొదటిసిద్ధాంతభాగము ననుసరించి యెప్పుడేవిధముగ నీసూర్యసిద్ధాంతము మనదేశమునకు వచ్చినదియో చెప్పియుంటిని. ఇకజాతక విషయమునుగూర్చి కొంతచెప్ప బోవుచున్నాను. ఇదియు ముహూర్తవిషయమును నా యుపన్యాసమునకు ముఖ్యాంశములు. మొదటిదగు సిద్ధాంత విషయము ముందు చెప్పబడవలెను గాననింతదూర మావిషయమును చెప్పి కాలనిర్ణయమును జూపితిని. పూర్వముందు బ్రహ్మసోమసిద్ధాంతములకంటె బ్రత్యక్షమైన యీసూర్యసిద్ధాంతము నందు గడునమ్మిక గలవారై నిరాధారమైన యాకాశమునందు సూర్యునిచుట్టును భూమ్యాదిగ్రహములు తిరుగుటయు నాభూమిచుట్టును జం

గ్రహము దిరుగుటయు వారి వారి పథములను మీఁద
క తిరుగుచు నొకదాని నొకటి యాకర్షించుటయు
భూమికిని సూర్యునకును గల గతిభేదముచే ఋతువు
లు వర్షాదులు గలుగుటయు జూచి యాశ్చర్య పడి
పూర్వమవివేకముగ నమ్మియున్నట్లు భూమి పరుపుగ
నుండలేదనియు నష్టదిగ్గజములు వరాహము ఆదికూ
ర్మము కుల పర్వతములు శేషుఁడును భూమిని మో
య లేదనియు సహజముగ నమ్మి యీయీగ్రహములే
యీలోకమునకు సృష్టికిని గాల భేదమునకును గార
ణములనియు బ్రిధానములనియు దృఢమైన నమ్మిక
గలవారై కొండఱుజన్మించినప్పుడీ గ్రహము లేరా
సులలో నున్నదియు గనిపెట్టసాగిరి. ఆకాశమునందు
నిరాధారమైన చోట నీగ్రహములింత యాకర్షణ శ
క్తి గలిగి యొకదానినొకటి యాకర్షణశక్తిచే నిలిపి
యుంచగా వానిబలము మనమీఁద నేల కలుగకమా
నదని తలచి జన్మకాలమున నీగ్రహము లేయేచో
ములనున్నదియు గనిపెట్టి ఫలములను గనిపట్టసాగిరి.
ఈవిధముగ నాశాస్త్రము నభ్యసించినవారు ఇద్దరి ము
గ్గురి జనన కాలములకంటె హెచ్చు కనిపట్ట జాలరు

కదా! ఆవిద్యను బాగుగ నభ్యసించు వరకు నిరువది యైదు లేక ముప్పది వత్సరముల ప్రాయమగును. ఆపయినిర్ధరిముగ్గురి జనన కాలములను దీసికొని వారి మంచి చెడ్డలను నలుబది వత్సరముల వరకైనను గనిపెట్టవలెను. అప్పటికాజ్యోతిష్కునకు డెబ్బదిపైనయి యంత్యావస్థ సమీపించియుండును. మొదట గనిపెట్టినవారొకవరునను జననకాలపు గ్రహస్థితిని జెప్పుట కాధారమునుగ నపరచిరి. అదిమొత్తము ఫలములను జెప్పుటకు గొంతసరిపోయి యుండవచ్చును ఆఫలములెట్టివనిన విద్యావంతుడు విద్యావిహీనుడు ధనవంతుడు దరిద్రుడు దీర్ఘాయువు అల్పాయువు భూపతి భూమిలేనివాడు గుణవంతుడు గుణహీనుడు సంతానవంతుడు సంతానము లేనివాడు ఆరోగ్యముగలవాడు రోగి ఇత్యాదులు.

ఈవిధముగ గనిపెట్టినవానిలో బూర్ణముగ బట్టినపుడు దాఖలా పడుటనుబట్టి యీగ్రహములస్థితిగతులే యంతకు బ్రధానములని తలచిరి. ఆపైనికొన్ని సంవత్సరములవరకు నొకరుబాగుగనుండుటయునాపైని చెడుటయు- దిరుగ బాగుపడుటయు, గొన్నివ

త్రశూలవరకు రోగపీడితులగుటయు- నామీఁద నా రోగము నివర్తించుటయు, జూచి పూర్వపువారు జనకాలమునకు ముందుగ్రహస్థితిలో నాపంౘ్రెండు స్థానములలో నెచ్చ తెచ్చల నేయేగ్రహము లున్నదియు వారలలో నెవ్వరు కలిసియున్నదియు- ప్రకృతము నెదుటను నెవ్వరున్నదియు జూచి ఫలములను జెప్పియుండిరికాన నీగ్రహములకు గొంత కాలముండవలెనని యిట్లివారికిఁగోచి గ్రహములు బాగుగనుండువరకు మంచిఫలములనే యివ్వవలెను, ఆ గ్రహదశ మారినపైని యామనుజుని స్థితిగతులును మారవలసియుండవచ్చునని తలచి యాగ్రహములకు మహాదశలనియు. సూర్యాదిగ్రహములకు దశాకాలమిన్ని యిన్ని సంవత్సరములని యాయాజ్యోతిషగ్రంథ కనిపెట్టుటలో గనపడినటుల వ్రాసిరి. ఇటీవలివారు విగిశ ఫలములంజెప్పెదమనియు- సూక్ష్మ దశలను గట్టెదమనియు- కొందరు నిత్యఫలము లనుగూడ జెప్పి వారివారి సర్వజ్ఞత్వమును జూప విజృంభిరి. ఇటుల నేకగ్రంథములు పుట్టినవి, జననవేళకుండు గ్రహస్థితి మీఁదజెప్పబడిన మొత్తము ఫలములను సూచించు

ను గాని యప్పటికాలపుస్థితి ప్రకారముండు [illegible] ములు మనుష్యుల జీవితకాలమువరకు నవే ఫలముల నిచ్చుచునుండునా? ఎంతయవివేకము! గ్రహములకు నిదియేనాపని? అటుల గ్రహములే ఫలముల నిచ్చుచుండిన సర్వేశ్వరుడెందుకు? మనపూర్వ [illegible] లెందుకు? ఏమివింత? ఇటులఫలములను జెప్పబూనుకొన్న మన దేశపు జ్యోతిష్కులు తాము వెఱ్ఱులగుటయే గాక జనులనందఱను మోసము చేయుచున్నారు. ఈ దశల యాయుర్దాయములు నియతములు గావు. గణిత రీతిచేత వచ్చినవియుగావు ఒక్కొకని వల్ల [illegible] బడినతీరున జెప్పబడినవి. అటుల నూహించి చెప్పినది సరిపోవునా?

## ఇందుకు నిదర్శనము.

నక్షత్ర జాతకరీతిచే దశావత్సరములు- ర[illegible] ద్రుడు 10- కుజుడు7- రాహువు18- గురుడు [illegible] 19- బుధుడు17- కేతువు7- శుక్రుడు20సంవత్సర[illegible] యోగినీజాతకరీతిని జెప్పబడిన క్రమము- చం1- [illegible] బు3- కు4- గు5- శ6- శు7- రా8

పై రెంటికిని గాల భేదముండుటయే [illegible]

ఫేకముగా గలదు. పింఛాయుర్దాయరీతిని ర19-
23-15- బు12- గు15- శు21- శ20- ఆనెపర్గ్రం
20- చం1- కు2- బు9- గు18- శు20- శ50.
నలుగురు గ్రంధకర్తలలో నిక రేమ గ్రహ
ములదీసికొన్నిరి. ఒకడు లోమ్మిదింటిని - మఱియొక పె
ముగ్రహ ములను దీసికొనిరి. ఈరీతినే మరి కొంక
[illegible] లు వారివారికిదోచినటుల యూహించి
చెప్పిరి ఊహించి చెప్పినది సరిపోవునా? ఇందు
దృష్టాంతము సూర్యదశ మంచిదని యొకడు చె
ప్పగలుగును. మఱియొకడు చెప్పిన ప్రకార మొక
దశలు మారియుండును. అప్పుటుల ఫల
ము చెప్పవగును?

మఱియు బయిప్రకారము తీసికొనబడిన గ్రహ
ములకు [illegible] గారణముసడుగ నెవ్వరును చెప్పలేక
[illegible] రివారికి దోచినట్లు చెప్పబడినదానికి స
[illegible] క్కడ దొరకును? ఇంతయేల, మనజ్యో
[illegible] కొంచెమైనను బరిశీలనముచేయక నేము
[illegible] చెప్పగలమని విఱ్ఱవీగి చెప్ప సమకట్టునం
[illegible] చారముగనున్నది.

అంతటితో నిల్వక గ్రహ శాంతులని యొకటి
పెట్టుకొని మనద్రవ్యమును నష్టపరచుచున్నారు.
కను నీవారికిని ఫలానసంవత్సరమున జెరుపుగలుగును
నిచెప్పి మనోవ్యాధిని గలుగజేయుచున్నారు. మూ
కమును జెప్పినందున వ్యాధిలేకపోయినను మనోవ్యా
ధివలన మృతినొందుచున్నారు. కేవా చంపడగ
వ్యాధిని దిగులుచేత అన్నపానాదులను చేయక వృద్ధిచె
డికొని మృతినొందుచున్నారు. లక్ష్యపెట్టనివారును ని
ననివారును జరంజేసులగుచున్నారు- గ్రహస్థితి బాగు
గనున్నదని మనజోస్యులు చెప్పెను, మనకేమియు
నిర్భయముగా దిరిగి వ్యాధిగ్రస్తులైనాని చిక్కులు
లోబడినారని పాడగుచున్నారు రాజయోగముగల
దని చెప్పుటచేత జనకారాదని రాజ్యముకొఱకుదా
వాలు తెచ్చి పాడగుచున్నారు. దినములు బాగుగలే
వని కావగిన పనులంజేయక కొంతకాలమును వ్య
ర్థము చేయుచున్నారు. కొందఱు స్తోత్రములకని వ్రతము
లకని వృథాగా ధనమును వ్యయపరచుచున్నారు స్తో
త్రములకు బోవుటయంతయు పనీయము గాదు. ధనికులు న
ష్టదేశాటనమును చేయవలసినదియే. గ్రహములు

బాగుగవేసను కారణముపైని ధనికుడుగాని నిర్ధనుడు
గాని యూత్రిల్లనై మనస్సునకుత్సాహములేక యూర
దగిన విశేషము లంబూడక వ్యర్థముగ ధనవినియోగ
ము చేయుచున్నారు. మాదేశపు జోస్యులు చెప్పిన జా
తకఫలములను బండిత పామర సాధారణముగ నమ్ము
చున్నారము విద్యావిహీనులును నావంటి వారియు
జననకాలమునకు గ్రహములే ఫలముల నిచ్చుచు
న్నవని జోస్యులమాట నమ్మవచ్చునుగాని- యీశ్వ
రుని గ్రహింపను బోధించుటకు బుట్టిన తర్క- మీమాం
సా వేదాంత గ్రంథములును- ధర్మశాస్త్రములను- జని
ంచు పండితులుగాడ పెటులనమ్ముచున్నారో మిగుల విం
తగానున్నది. మాదేశమున నిట్టివర్ణ్య భ్రమలు చాల
యుండుటను బట్టియే మనము నానాటికి హీనదశకు
వచ్చుచున్నాము. ఇతరదేశస్థులట్టి మిథ్యాభ్రమలను
ద్రోసివేయుచు నభ్యుదయ వృద్ధిలోనికి వచ్చుచున్నా
రు. ఇంకజ్యోతిష్కులను గూర్చి రెండుమాటలు చె
ప్పవలసి వచ్చినది పాశ్చాత్యబుద్ధి లేనివారు నమ్మినప
డెను పిదప చెప్పుఫలములు బహు నేర్పుగా తంత్రము
గ నల్లబడి శ్లోకరూపమున చెప్పబడినవి. ఒక దశాఫ

లమును విని పరిశీలించి చూచినపక్షమున ప్రతివానికి
ని సామాన్యముగ నాలుగు, అయిదు లేదా పదివత్స
రములలో జరగదగినవన్నియు జెప్పబడియున్నవి. అం
దులో గొన్ని దాఖలాపడినట్లు మనస్సునకు దోచును.
నేనొకసారి యెరుకుల దానిని బిలిపించి యది చెప్పు
మాటలను వింటిని. అది చెప్పునవి మాటలుగ నున్న
వి. మన జోశ్యులు చెప్పునవి శ్లోక రూపముగను
న్నవి. జోశ్యులలో ననేకులకీ ఫలములు దాఖలాపడవ
ని తోచియు వారి జీవనము కొఱకై మనలను మోస
ము జేయుచున్నారు. అట్టివారితర విషయములలో
ను మిగుల నసత్యవాదులయి దుష్ట ప్రవర్తన గల
వారయి యున్నారు. శుద్ధ వైదికపు జోశ్యుడు తప్పద
-న వారందరు నసత్యవాదులే యనవచ్చును. నా
బాల్యమున నొక జ్యోతిష్కుడు తరుచుగ నాయొద్ద
కు వచ్చుచుండెను. అతడు చెప్పునది యంతయు గడు
సత్యమని నమ్ముచుండెడి వాడను. ఇప్పుడీ సభయం
దుండు వారిలో నప్పుడు నావలె నమ్మినవారుండరు.
అతనమ్మికగలవాడనై యుంటిని. అది మొదలిదినము
మ ఖాలో నందఱును జేరి చూచిన జ్యోతిష్కుల

గుంపునకంటె నేను నాస్థితినిబట్టి హెచ్చుగ జాతి యుండుటకు సందియము లేదుగదా! క్రమముగ బరిశీలనజేయుచు రాగా జ్యోతిషములోని జాతక మహిమ వలెనేదా మాయ తెలిసినవి, జననకాలమందు గ్రహస్థితినిబట్టి చెప్పబడు మొత్తము ఫలములను గూడ గ్రహ దశాఫలముల వంటివనియే చెప్పదును. గాని కొందఱు చెప్పినవి దాఖలావడి యున్నవి. కాన నేనైన గొంతవఱకు యోగము పూర్ణముగ బట్టినప్పుడు జననకాలగ్రహస్థితినిబట్టి చెప్పనవి దాఖలా పడు చేవోయని తోచుచున్నది. కాని దశాఫలము లెంతమాత్రము సరిపడవు. వాని నమ్మకూడదు- ఏవిద్యలలో బండితులు నవీనముగ వచ్చినను బట్టణములోని యావిద్యగల పండితులు విరోధించి యెదుర్కొని యెదరు. ఆహా! ఏమి చిత్రమో కాని జోశ్యుడు వయిసంచి రాగనే పట్టణములోని జ్యోతిష్కులందఱు లేదా- ప్రసిద్ధులు వారిలో జేరి ధనికుల జాతకముల నిష్కృటమేగాక వారి గతచరిత్రలను గూడ జెప్పదురు. ఆ క్రొత్త జ్యోతిష్కుడు గతచరితమును జెప్ప నుకు సందియమేమి! తరములనుండి పోషింపబడుచు

డు నాయొద్దనున్న జ్యోతిష్కులే యటుల చేయగా
ద్రవ్యమే ప్రధానముగ జూచుకొనెడి యితరులిట్టి క
ల్పితపు బనులను జేయుటకు వెనుకదీయుదురా! ఇం
దుకొక దృష్టాంతముగ లోగడ నొక కథ జరిగెను.

నాయొద్దనుండెడు జ్యోతిష్కులు వయినుండి
వచ్చిన ప్రతి జోశ్యునితో బయిని జెప్పినటుల గలిసిపో
వుచువచ్చిన సందర్భములలో నొకవింతయగు చిత్ర
కథ జరిగినది.

ఒకడు కాశీవాసుడనని భృగు సంహితలోని
యీదేశమునకు సంబధించిన వారిలో కొందఱి జాత
కములను దీసికొని వచ్చితినని వచ్చెను. ఈ భృగుసం
హితయనునది భూతభవిష్యద్వర్తమానములయందలి జాతకములను' ఫలములనన్నిటిని గలిగి యున్నదని
చెప్పెను మా జోశ్యులు దానింబలపఱిచిరి. ఆపయి
ని కొన్ని గతజాతకములను జదివి ఠాఖలాగా జెప్పు
టవలన నాకును గడునమ్మిక గలిగెను. అటుతరువాత
నాకుటుంబములోని ముగ్గురు పురుషుల జాతకములను
జదివి చెప్పుచు బయిముగ్గురికిని రెండు-మూడు. నాలు
గు నెలలలో నొక్కొక యాపద వచ్చుననియు దానికి

ంత యింత మొత్తుగల బంగారము దానముచేయవల యుననియు- గ్రహశాంతులను జేయవలయుననియు నట్లుచేసినచో నాయనర్థములు నివర్తించుననియు నా యినివిశేషముగ మంచి ఫలములు సంభవించున నియుజెప్పెను. దానికిని మా జోశ్యులు తలయూచిపు ష్టిజేసిరి. ఆపయిని నాకీక్రింది విధమున సందేహముగలి గెను. ప్రస్తుతము మాకుటుంబములోనున్న మాము గ్గురు పురుషుల జాతకముల మీదను నీవిధముగ నిం చుమించుగ నేకకాలములో వివిధ దుష్ఫలములు ఎ టుల గలుగును. ఇంతలో నొక మోసము గనపడు చున్నది. ఇదియుగాక అభృగుసంహితలో బ్రతిమను ష్యునియొక్క జాతకమును వ్రాయబడి యుండినందు కు ఫలమేమికాన దీనిని బరీక్షించెదమని తలచి మఱి కొందరి జాతకముల నడుగుచు రెండు దినములు జరి పె రాత్రివేళ నా జ్యోతిష్కుని బసయొద్ద మనుష్యుల ను బ్రచ్ఛన్నముగ నుంచితిని- ఆ రెండవనాటి రాత్రి నతడు అడగబడిన జాతకములును వ్రాయుచుండగా బట్టువడి చేసినతప్పిదము నొప్పుకొనెను. అతడొక విధముగు సిరాతో వ్రాసి యాకాగితమును నొకవిధ

డుగు నూనెగల దీపముమీద వాతబడి వ్రాసినటుల జేయుచుండెను. ఆ మరుచటి దినమున నతనిని బిలి పించి భయపెట్టగా జరిగినది యావత్తును జెప్పుచు ద మయొద్దనుండు జోశ్యులు నాకు సహాయముగాగపో యిన యెడల నేనేటుల నింతదాఖలాగా జెప్పగలను. క్షమించుమని ప్రార్థేయపడెను.

కాబట్టి దుర్భాగుడు దుర్భాగునితో సుల భముగ గలియగలడు. అంతసులభముగ సన్మాగు డు సన్మాగునిలో జేరజాలడు. ఏలయన సన్మాగుల కుభయత్ర కొంతపరిశీలన చేయవలసినపని యుండును. మఱియొక చిత్రతరమైన దృష్టాంతము. ఒకజోశ్యుడొక విషయములో వాదించి యొకవిధముగ దప్పక జరు గునని చెప్పెను. అందుకు విరుద్ధముగ జరిగినపయిని నీ జ్యోతిషము చొప్పున జరిగినదని యా జోశ్యునికి హేళన కొఱకు టంతివార్తను బంపించితిని. దానిని దనయొద్ద నుంచికొని తానుచెప్పినట్లు జరిగినదని ఫ లానివారిచ్చిన తంతి యిదియని యితరులకు సిగ్గు లేక కనపరుచుచు నిప్పటికి ననేకులను నతడు మోసము చే యుచున్నాడు. ఆవిషయము నాకు తెలిసి యెన్నిమా

తులడిగినను నాతంతిని వాకిష్టాటికిసియలేదు.

## ముహూర్త విషయము.

---

ఇంక ముహూర్త విషయమున జెప్పవలసిన: ది స్వల్పముగనున్నది. ఇది సాధారణను బ్రాహ్మి మలగు శకునము- శపథము- ప్రశ్న- సాముద్రికము- ఉపశ్రుతి- స్వప్నము- బల్లిపాటు- పంచపక్షి మొదల గువానివంటిదియే. పూర్వపువారొక్క తారాబల మును మాత్రము చూచినట్లున్నది. ముహూర్తము ను నిప్పటివలె జూచియుండలేదు. శ్రీరాముల పట్టా భిషేకమునకును యుధిష్ఠిరుడు శ్రీకృష్ణుని రాయభా రమున కనుపునప్పుడును దారాబలమునే చూచినట్లు న్నది. ఇంకను మన పురాణాదులలో నచ్చటచ్చట దా రలను మాత్రము చూచుచుండినటుల గనుపట్టును అం తకుమించి యీసిద్ధాన్త ప్రకారము ముహూర్తమును జూచినట్లుచెప్పబడినవి మధ్య కల్పితములుగా దీసికొన లెను. పురాణముల కాలమునకు సూర్యసిద్ధాంతము

లేదు కదా! ఇటీవలి వారలు తాము ప్రసిద్ధులగు వారు
పుట్టినవయిన జాతక ముహూర్తములను జెప్పినారు.
పరివిశేసి యనేక దోషములు లేకుండ నుండవలెనని స్ప
ష్టాగా జాలాశ్రమపడి చెప్పిరి. కానియవి విశ్వసింప
బడవలసినవి కావు ఏలయన వారివారి యదృష్టాను
సారముగ గార్యములు జరుగవలెను గాని ముహూ
ర్తమునను సరించి యదృష్టము మారునా! యోచిం
పుడు!



## దృష్టాంతములు.

కార్యసిద్ధికి బరిశరము చక్కగ నుండవలెను. గాని
ముహూర్తము సమకూర్చునా! వధూవరుల యారో
గ్యస్థితి సంతానాభివృద్ధికి గారణముగాని వివాహాము
హూర్తము సంతానమునిచ్చునా! ఇటులనే తదితర కా
ర్యములకును జూచి కొనవలెను. మఱియు నొకము
హూర్త కాలమున నొక్కొక్క గ్రహ మొక్కొక్క వి
ధమగు స్థితియందుండును గదా! గ్రహములకు మన
మీదగలది యాకర్షణ శక్తియేకదా! ఆశక్తి యీ
భూమియందుండు వారందరిపయిని లేదా. మనయద్ధ

ఖండ భూనివాసులందరిపయి నొక్కటే మాదిరిగ నుండ
వలెను అట్టులనందరికి నామహూర్తము మంచిఫల
ముల నీయవలెను. అటులజరుగుట లేదు. ఒక జ్యో
తిష్యునిచే నిర్ణయింపబడిన వివాహ ముహూర్తమున
దేశములో ననేకులు చచ్చుటయే గాక యా యారాత్రి
లో గూడ నెవ్వరో యొకరు మృతి నొందుటయు గల
దు. మఱియు వివాహ కార్యములు ముగియక పూ
ర్వమే పెళ్లి కూమారుడు గాని, పెళ్లి కుమార్తె గాని
మృతి నొందుటయు నరుదు గ గ ల దు. ఇం తియు
గాక జ్యోతిష్యునికొడుకు విద్యారానివాడుగను జ్యోతిష్యు
ని కూతురు విధవగను నగుచున్నారు. ఆ జ్యోతిష్యు
ని ముహూర్తమే మయిన ది. పూర్వపు వారీ విషయ
మున నేమిచెప్పిరో చూచెదము. ఉత్తరాయణముశు
భ కార్యములకు మంచిదనిరి. ముసురు వానలు చలితే
ండనుండును మఱియు దినమానము హెచ్చుగనుం
డును వయస్సునుబట్టి చేయుదగిన కార్యములకువయ
స్సునుపట్టియే చేయుచుండిరి కాలనుజూచేవారు కా
లన్నియు నొక్కటియే అయితే వానివాని జన్మదిన
గ్రహనుబట్టి యిరువది యేడింటిని మూడు భాగములు

చేసిరి. అందులో శుభా శుభములను జెప్పిరి. ఇదియెం
త సహేతుకముగ నున్నయది. ఏలయన ఒకనికిమం
చిదైన తార తదితరునకు మంచికానేరదు. అంతియ
కాని తారలలో మంచి చెడుగులు లేవు. అటులనా
దినతారలును నక్షత్రములను మార్చలేకపోయినను శ్రీ
కృష్ణాదులు పరిపాలించిన తారాబలవిషయమున ల
క్ష్యింపక దానిని జూచికొనిన జాలునని నాయభిప్రాయ
ము. ఇటీవలివారు శుభతారలయందు జేయబడినకా
ర్యములు చెడుచుండుటం జూచి విధినిదలపక కొన్ని
కొన్ని నక్షత్రములే కొన్ని శుభకార్యములకు పని
రావనిరి. కాబట్టియిప్పటివారు చెప్పుముహూర్తము
లమీద నమ్మికపైని జెప్పిన పిచ్చిభ్రమలలో నొక్క
టియైయున్నది. ఇటులనే వర్ష యోగములను జెప్పుదు
రు. అవియు సరిపోవు, అడిగిన తోడనే యప్పటికా
లపు గ్రహస్థితినిబట్టి ప్రశ్నయొక్క ఫలాఫలములను
జెప్పుదురు అవియు నెంతమాత్రము సరిపోవు—అం
తకంతకిట్టి భ్రమలను వదిలినాగరికతనభివృద్ధి చేసికొ
నక మనము చెడుచున్నాము.

ఎన్సైక్లోపీడియా బ్రిటానికాలో సిద్ధాంతభా

ము నొక వివేకముగల తల్లియైనట్లును జాతకము
హూర్త భాగములను నామెకు అవివేకపు కూతును
గాను చెప్పుచు నాతల్లి యీ కూతును విడిచి జీవించ
లేదు,, అవివాహియబడి యున్నది. అనగా సిద్ధాంత
భాగమును తెలిసి పామరులకు జాతకముహూర్తము
లయందుగల యవివేకపు నమ్మకము పోదనిభావ
ము. లేదా సిద్ధాంతభాగము ప్రమాణమనియు- జాత
ముహూర్త భాగముల ప్రమాణమనియు- తెలి
సికొనబడవలెను. ప్రతివిషయమునను భ్రమలను వి
వేక స్మృద్ధి చేసికొనుచున్నాము. ఒకరివలన గ్రహిం
పవలసిన మంచివానిని దీసికొనక చెడుగును దీసికొ
ను నిప్పటి నవనాగరికుల మనకొనువారు కూడ
టు చేయుచున్నారు. యూరోపు దేశవాసులను జూ
చి ధైర్యమును శరీరారోగ్యమును గలిగించెడి యూ
లను నిష్కాపట్యమును వ్యవహారములో బుజు
మార్గమును దీసికొనక పిరికితనమును దుర్వ్యసనము
వాదములు కపటవృత్తి తాగుట మొదలగు చె
డుగులను దీసికొనుచున్నారము. ఇట్టులనుండి
మన మవివేకము నశింపజేసికొనక పోవలెనము.

గావున నీవిషయమునందేకాక ప్రతివిషయమునందు
ను గౌణాపచతగా చేయుచు గ్రహింపవలసిన వాని
లో బాహ్యపు గానవారాచరించిన విధమునకు లో
బడియుంచిన వానిని దీసికొని మహింపుదువులు
పొందుదురు గాతయని కోరుచున్నాను.




వేం. శ్యే. రం.
బాప్పని.



Sri Ranga Raya Vilasa Press, Bobbili
Printed By K. Padmanabha Patnaik.